## ఇంటాక్

ఇంటాక్ ఒక స్వచ్ఛంద సేవా సంస్థ. ఇది లాభాపేక్ష లేని సభ్యులతో నడుపుతున్న సంస్థ. భారతీయ సాంస్కృతిక, ప్రాకృతిక, శిల్పకళా, జీవనశైలులలో పరిగణింపబడిన, పరిగణిపబడిన సనాతనత్వాన్ని కాపాడే సంస్థ. 1860 సొసైటీల ప్రకారం ధార్మిక సంస్థగా స్థాపించబడి రిజిష్టర్ చేయబడింది. ఐక్యరాజ్యసమితిచే అంతర్జాతీయ ఆర్థిక, సాంఘిక కౌన్సిల్‌కు ఇంటాక్‌తో సంప్రదించవలసిన సంస్థగా గుర్తింపు కలిగిన సంస్థ.

ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మరియు ప్రభుత్వ సంస్థల వారి నిర్వహణలో లేని వందలకొద్దీ ప్రసిద్ధ స్మారక ప్రాంతాలను రక్షించడానికీ, పునరుద్ధరించడానికీ ఈ సంస్థ చాలా సంవత్సరాలుగా కృషి చేస్తోంది. వారసత్వ కట్టడాలను కాపాడడానికీ, రక్షించడానికీ వివిధ స్థానిక సంస్థలు ఈ బాధ్యతను ఇంటాక్‌కు అందించాయి.

గత కొన్ని దశాబ్ధాలుగా దేశంలో వివిధ ప్రాంతాల్లో 175 ప్రాంతీయ, స్థానిక కార్యాలయాలకు ఇంటాక్ అనుసంధానించి నిర్వహిస్తోంది. దేశంలోనే కాక విదేశాలలోకూడా ఇంటాక్ కార్యాలయాలు వున్నాయి. భారతదేశంలోని చారిత్రక, వారసత్వ కట్టడాలను రక్షించడానికీ, పునరుద్ధరించడానికీ బెల్జియం, ఇంగ్లాడ్ దేశాల నిధులతో కార్యక్రమాలు చేపట్టింది.

**ఇంటాక్ సభ్యునిగా చేరి మన సంస్కృతినీ, వారసత్వాన్నీ కాపాడండి. వివరాలకు 011246266256 / 040 23513420 / 0884 2364223 / 0884 2361020**

## గోదావరి మహా పుష్కరాల ప్రాశస్త్యం

పుష్కరాలు నదులను పూజించే ఒక కార్యక్రమం / పండుగ. పన్నెండు ముఖ్యనదుల తీర ప్రాంతంలో వున్న పుణ్యస్థలాల వద్ద జరుపుకునే ప్రత్యేకమైన పండుగ. పితృశార్ధ కర్మలు, ఆధ్యాత్మిక గోష్ఠులు, దైవ ప్రార్ధన, సాంస్క ృతిక కార్యక్రమములు దీనిలో ముఖ్యభాగం. ప్రతి సంవత్సరం ఒక నది చొప్పున పన్నెండు సంవత్సరాలు పన్నెండు నదుల వద్ద జరుపుకునే ఉత్సవం. ప్రతి నదికీ ఒక రాశి వుంటుంది. బృహస్పతి ఆయా రాశులలోకి వచ్చినపుడు ఆ నదులకు పుష్కరాలు జరుగుతాయి.

ఈ సంవత్సరం గోదావరికి చెందిన సింహరాశిలోకి బృహస్పతి చేరడంవల్ల గోదావరి నదికి పుష్కరాలు వచ్చాయి. గోదావరి పుష్కరాల సందర్భంగా ఈ సంవత్సరం పైన చెప్పబడిన కార్యక్రమాలు అన్ని గోదావరీ తీరాన జరుగుతాయి. సైద్ధాంతికంగా ఈ పండుగ బృహస్పతి సింహరాశిలో వున్నంత కాలం (సంవత్సరం అంతా) పుష్కరాలుగానే పరిగణించాలి. అయితే మొదటి 12 రోజులు మాత్రమే ప్రజలు ఈ కార్యక్రమాల్లో ప్రత్యేక శ్రద్ధతో పాల్గొంటారు.

SURYA GRAPHICS, KKD - 98482 77353

గోదావరి మహా పుష్కరం 2015

INTACH



# గోదావరి మహాపుష్కరాలు

**జూలై 14వ తేదీ నుండి 25 వ తేదీ వరకు 2015**

## రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో సంస్కృతి, వారసత్వ ప్రాంత / స్థల యాత్రా ప్రదేశాలు

స్వచ్ఛ భారత్‌లో భాగంగా గోదావరినదిని వివిధ కాలుష్యాల నుండి కాపాడడం, స్నానఘట్టాలూ, పరిసర ప్రాంతాలూ పరిశుభ్రంగా వుంచడంకోసం యాత్రికులకు అవగాహన కలిగించడం ఇంటాక్ ప్రధాన ఉద్దేశ్యం.

*- మేనేజర్ జనరల్ ఎల్.కె. గుప్తా (రిటైర్డ్), ఛైర్మన్, ఇంటాక్, న్యూ ఢిల్లీ*

గోదావరి మహా పుష్కరాలకు వచ్చే యాత్రికుల ఉపయోగార్థం మరియు సంస్కృతీ వారసత్వ కట్టడాల సందర్శన యాత్రలను ప్రోత్సహించడానికీ ఈ కరపత్రం ఇస్తున్నాం. దేశ సమాజ వారసత్వాన్ని రక్షించడం కోసం ఇంటాక్ చేస్తున్న కృషిలో భాగంగా యాత్రికులందరినీ గోదావరి నదీజలాలను కలుషితం చేయవద్దని ఇంటాక్ విజ్ఞప్తి చేస్తోంది.

*- డా॥ పి.టి. మిశ్రా, ఐ.ఎ.ఎస్. రిటైర్డ్ సభ్య కార్యదర్శి, ఇంటాక్, న్యూఢిల్లీ*

**ఎం. గోపాలకృష్ణ** I.A.S. (Retd)
స్టేట్ కన్వీనర్ ఎ.పి. & టి.ఎస్.

**హెచ్. అరుణ్‌కుమార్** I.A.S.
కలెక్టర్ & డిస్ట్రిక్ట్ మెజిస్టేట్, తూ॥ గో॥ జిల్లా
& చీఫ్ పేట్రన్ తూ॥ గో॥ జిల్లా చాప్టర్

**ఎల్. శేషకుమారి**
కన్వీనర్ తూ॥ గో॥ జిల్లా
కో-కన్వీనర్, ఎ.పి.స్టేట్ చాప్టర్

**వి.వి.ఎల్.ఎన్. మూర్తి**
కో-కన్వీనర్,
తూ॥ గో॥ జిల్లా